# సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా కేడం లింగమూర్తి పదవి బాధ్యతల స్వీకరణ

## ముఖ్య అతిథిగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం) అక్టోబర్ 17: శ్రీ వేణుగంటి నరసింహ చార్యులు స్మారక జిల్లా గ్రంథాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన కెడం లింగమూర్తి గారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్. సిద్దిపేట జిల్లా కేంద్రం లోని విపంచి ఆడిటోరియంలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా కెడం లింగమూర్తి తో ప్రమాణ స్వీకారం చెపించిన లైబ్రరీ సెక్రటరీ.. కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి ,సిద్దిపేట ,దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జి లు పూజల హరికృష్ణ , చెరుకు శ్రీనివాస్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు,ఇతర అధికారులు హాజరు అయ్యారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన లింగమూర్తి గారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సమాజం మీద అవగాహన ఉన్న వ్యక్తి సిద్దిపేట కి మంచి పేరు తెచ్చేలా పని చేయాలన్నారు. రాష్ట్ర మంత్రిగా నా నియోజకవర్గంలో రెండు మండలాలు కరీంనగర్ రెండు హన్మకొండ , మూడు సిద్దిపేట జిల్లాలో ఉన్నాయన్నారు. మూడు నియోజకవర్గాల్లో సిద్దిపేట ,గజ్వేల్ ,దుబ్బాక లో స్థల సేకరణ చేయలన్నారు. రెండో దశలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ఇక్కడికి వచ్చేలా ప్రభుత్వంతో మాట్లాడతామన్నారు.

గ్రంథాలయాలకు ప్రభుత్వం పారదర్శకంగా పని చేయాలని నిరుద్యోగులు ఉద్యోగాలు పొందడానికి విషయ సంగ్రహణ చేయాలని ఎక్కడ ఇబ్బందులు లేకుండా కొత్త చైర్మన్ లను నియమిస్తుందన్నారు. ప్రభుత్వం ఏ పరీక్ష నిర్వహించిన తెలంగాణ మొత్తంలో సిద్దిపేట జిల్లా అధిక ఉద్యోగాలు సాధించాలని కోరారు. గత ప్రభుత్వం వాళ్ళు చెప్పిందే వినాల్సిన పరిస్థితి మేము ప్రజా పాలన లో అలాంటి పరిస్థితి లేకుండా చేస్తున్నాంఅన్నారు. అన్ని రకాల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని చెప్పారు.

గ్రామాల్లో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూపాయలు 500 కి గ్యాస్ అందిస్తున్నాం..ఎవరికైనా రాకపోతే అధికారులకు పిర్యాదు చేయలన్నారు

ఆరోగ్య శ్రీ అందిస్తున్నాం.. ఆర్టీసి బస్సులో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కుంటుంది. ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తున్నామన్నారు.ప్రతి నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందలు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామన్నారు. లక్ష రూపాయలు రుణమాఫీ చేయడానికి నాలుగు దశలో చేసిన వారు కూడా మాట్లాడుతున్నారని ఎద్దేవాచేశారు .

ఇప్పటికే రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ చేశామన్నారు. 2 లక్షల పైన ఉన్న వారికి కూడా 2 లక్షల వరకు ఋణ మాఫీ చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు దానిపైన డబ్బులు చెల్లిస్తే . రుణమాఫీ జరుగుతుందని తెలియజేశారు. కుటుంబ సభ్యుల నిర్ధారణ జరుగు తుందన్నారు. గురుకులాల్లో హాస్టల్ లకు తాళాలు వేస్తున్నారు..గతంలో రావాల్సినవి.. కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. నిన్న వంద కోట్ల రూపాయలు అద్దె బకాయిలు విడుదల చేశామన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ వందల కోట్ల బకాయిలు పెట్టారు. ప్రతిదీ చెల్లిస్తాం . విద్యా బోధన కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పేరుతో కాలేజీలు మూసి వేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

ప్రభుత్వం ను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంట మన్నారు ..మీ బకాయిలు చెల్లించే బాధ్యత మాది.కాలేజీలు బంద్ చేస్తే చట్టం చూస్తూ ఊరుకోదు చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. స్కూల్‌లకి ఉచిత విద్యుత్,శానిటేషన్ సిబ్బంది నియామకం ,డ్రింకింగ్ వాటర్ సౌకర్యం కల్పించామన్నారు. ఉపాధ్యాయ నియామకాలకోసం .డీఎస్సీ పూర్తి చేశామన్నారు.ఐదు వేల కోట్లతో ఇరవై ఐదు స్కూల్ లకి ఈ సంవత్సరానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లకు శంఖు స్థాపన చేశామన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయంలో సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉండేదాన్నారు. గ్రంథాలయం విద్యార్థి నిరుద్యోగులకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. వారికి ప్రత్యేక శిక్షణ అవసరం ఉంటే బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ స్టడీ సర్కిల్ లో ద్వారా శిక్షణ ఇప్పించి ప్రతి నోటిఫికేషన్ లో ఈ జిల్లా ఉద్యోగాలు పొందడంలో ప్రథమ స్థానంలో ఉండాలన్నారు. రాజకీయంగా సిద్దిపేట ప్రాంతానికి ప్రజలకు సేవ చేసే విధంగా కొన్ని బాధ్యతలు ఉన్నాయన్నారు.



## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

రాజమహేంద్రవరం, అక్టోబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి) తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, బిసి సంక్షేమ అధికారి బి శశాంక, గిరిజన సంక్షేమ అధికారి కే ఎస్ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## రామాయణం స్ఫూర్తితో ఆదర్శ భావాలు పెంపొందించుకోవాలి..

### జిల్లా ఏ ఎస్ పి దేవి ప్రసాద్..

అనకాపల్లి, అక్టోబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): వాల్మీకి మహర్షి రచించిన రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలి అని జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్ పేర్కొన్నారు. గురువారం అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు జరిపారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు ఎస్.బాల సూర్యరావు, ఎస్.రమేష్, ఎస్సై బి.సురేష్ బాబు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి సిఫార్సు మేరకు వచ్చిన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ



ముదిగొండ మండలం అక్టోబర్ 17 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని ముత్తారం,కోదండరాంపురం గ్రామాలలో మల్లెల అజయ్ అభ్యర్థన మేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సిఫార్సు మేరకు వచ్చిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం ముత్తారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంజపల్లి బుచ్చయ్య,మాజీ సర్పంచ్ తాళ్ళ నాగయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.1. ప్రగడ రమ్య....35000/-,2. లంజపల్లి బుచ్చయ్య......23000/- , మొత్తం 58,000/- రూపాయల విలువైన చెక్కులను లబ్దిదారుల ఇంటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రభుత్వంలో అందరికీ న్యాయం జరుగుతుంది ఎవరికి ఏ అవసరం ఉన్నా అందుబాటులో ఉంటాం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో మల్లెల అజయ్,గుండపనేని శ్రీనివాసరావు,గుండె రాము, కొప్పుల రామయ్య,రెడ్డెబోయిన హనుమంత్ రావు,తోట జనార్ధన్,పరికపల్లి దాసు, అమరగాని హస్సేన్,మాజీ వార్డ్ మెంబర్ ముప్పారపు నాగయ్య,కొప్పుల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## సేఫ్టీ మొకులను అందజేసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గౌడన్నలకు ప్రమాదవశాత్తు మరణాలు సంభవించకుండా సేఫ్టీ మొకులను అందజేసిన ఆలేరు MLA ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు మరియు భువనగిరి ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ సైదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారు ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి గారు యాదాద్రి మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ ఆలేరు ఎక్సైస్ సిఐ మరియు ఎక్సైస్ సీఐలు ఆలేరు ఎక్సైజ్ ఎస్సై ఆలేరు ఎక్సైజ్ సిబ్బంది అదేవిధంగా పెద్ద ఎత్తున పాల్గొన్నా గౌడన్నలు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మరియు జిల్లా.మండల నాయకులు ఆలేరు పట్టణ నాయకులు పాల్గొన్నారు.



## భద్రాచలం నియోజకవర్గ సమస్యలను పరిష్కరానికై ఎమ్మెల్సీకి వినతి!

### పూనెం ప్రదీప్ కుమార్

భద్రాచలం, అక్టోబర్ 17 (వాయిస్ టు డే ): భద్రాచలం నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కు భద్రాచలం నియోజకవర్గ తెలంగాణ జన సమితి కోఆర్డినేటర్ లు పూనెం ప్రదీప్ కుమార్, రేపాక రామారావు గుప్తా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం హైదరాబాదులోని తెలంగాణ జన సమితి కార్యాలయంలో ఎమ్మెల్సీ కోదండ రామ్ ను టి జె ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన ఎమ్మెల్సీ తో మాట్లాడుతూ ముఖ్యంగా భద్రాచలం నియోజకవర్గం లోని చర్లలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో ఏజెన్సీ లోని గిరిజన యువతకునాణ్యమైన విద్య అందుతుందని, అంతేకాకుండా వారికి ఆర్థిక భారం కూడా తగ్గుతుందని తెలిపారు. చర్ల మండలంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపినట్లయితే భద్రాచలం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్సీకి వివరించారు. అదేవిధంగా భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో టాయిలెట్లను, వాకింగ్ ట్రాక్ , లైటింగ్, వాల్ హైట్ పెంచే విధంగా ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ క్రీడా మైదానంలో ఎన్నో గిరిజన క్రీడా పోటీలు నిర్వహిస్తుంటారని, క్రీడల్లో పాల్గొనే విద్యార్థినీలు టాయిలెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రతినిత్యం కొన్ని వందల మంది వాకింగ్ చేస్తుంటారని వారు కూడా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. చర్ల మండలంలోని గుత్తి కోయలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా రెండేళ్లుగా ఇబ్బందులు పెడుతున్నారని ఆ సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఎంతోమంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ఈ విషయాలపై స్పందించిన ఎమ్మెల్సీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమస్యలను వివరించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలె

### బీఆర్ఎస్ నేత డా. కిరణ్ కొమ్రేవార్



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 17: భైంసా బీ మోసపూరిత హామీలచ్చి గద్దెనెక్కి రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు డా. కిరణ్ కొమ్రేవార్ అన్నారు. గురువారం భైంసాలో మాట్లాడారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయడం మానుకోవాలని సూచించారు. మూసి నది ప్రాజెక్టులో భారీ స్కామ్ చోటు చేసుకుందని ఆరోపించిన తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ %ఖు=% పై కేసులు నమోదు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సీఎం అక్రమ కేసులు పెట్టి బీఆర్ఎస్ నేతలను అపాలనుకుంటున్నాడని, అది సాధ్యం కాదన్నారు. ప్రశ్నించే గొంతుకను అణిచివేస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రజలంతా గమనిస్తున్నారన్ని పేర్కొన్నారు. కేసుల విషయంలో పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించడం సరికాదన్నారు.



## గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### స్థానిక శాసన సభ్యుడు పవార్ రామారావు

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 17: ముధోల్ మండల కేంద్రంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మండల పశుసంవర్ధశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు. ఈవ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు. అలాగే వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చన్నారు. కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, మండల నాయకులు, పాడి రైతులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.